# అనుమతులు లేని ఆసుపత్రిపై చర్యలెప్పుడు..?



రోడ్డుపై ధర్నా చేస్తున్న రోగుల బంధువులు

- అనుమతులు లేని ఆసుపత్రులపై వైద్య ఆరోగ్యశాఖ అధికారుల వత్తాసు పలుకుడేంటి..
- టేబుల్ కింద చేతులు తడుపుతున్నారా..

**నర్సంపేట,సెప్టెంబర్ 16(ఆంధ్రప్రభ) :** అనుమత్తులు లేకుండా గత కొన్ని నెలలుగా ఆసుపత్రిని నిర్వహణ చేస్తున్న సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రుల అనుమతుల కోసం పలు విధాలుగా ఆంక్షలులేని ఆసుపత్రులపై పర్మిషన్ ఇవ్వని జిల్లా ఉన్నతాధికారులకు చర్యలు తీసుకోవడానికి చేతులు రావడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అనుమతులు లేకుండా అర్హతలు లేకుండా ఆస్పత్రిని నడుపుతూ టిఫా స్కానింగ్ నిర్వహిస్తున్న నర్సంపేట పట్టణంలోని జనని ఆసుపత్రి వ్యవహారం పట్ల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తు న్నారని పలు ప్రజా సంఘాలు అధికారుల తీరిపోయే దుమ్మెత్తి పోస్తున్నారు. ఇటీవల నర్సంపేట పట్టణంలోని జనని నర్సింగ్ హోమ్ లో ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ నవత నిర్లక్ష్యంతో నోటిలో బెలూన్ లాంటి ఆకారంతో జన్మించిన పసిపాప పట్ల సంబంధిత బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు, పట్టణ నడిరోడ్డుపై ధర్నాలు రాస్తారోకోలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మా పాపను బ్రతికించండి ఆంధ్రప్రభ ప్రత్యేక కథనంపై వివరణ ఇచ్చిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ఆసుపత్రిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అసలు ఆ ఆసుపత్రి కి అనుమతిలే లేవంటూ వివరణ ఇచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపిన ప్రకారంగా విచారణ చేసి చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేయడం పట్ల పలు అనుమానాలకు దారితీస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని విధాల డాక్యుమెంట్స్ ఉంటేనే ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకున్నా కూడా ఆసుపాత్రులు నిర్వహిస్తున్న పట్టించు కోరా అని ప్రజలు ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. జనని నర్సింగ్ హోమ్ ఆసుపత్రితో పాటు నర్సంపేట పట్టణంలో నిర్వహిస్తున్న మరికొన్ని ఆసుపత్రులకు ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్స్, పార్కింగ్ లాంటి సౌకర్యాలు లేకపోవడంతో రెన్యువల్ అనుమతులు ఆగిపోయాయని తెలిసింది.ఆ ఆసుపత్రుల నిర్వహణపై వత్తాసు పలకడం ఏంటని అధికారుల తీరును పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇన్ని జరుగుతున్న అధికారులు చర్య తీసుకోకపోవడం పట్ల టేబుల్ కింద చేతులు పెడుతున్నారా అనే అనుమానాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అనుమతులు లేని ప్రైవేటు ఆసుపత్రులపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాల్సిందేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## నాకారు ఫోటో పేపర్లో వేసి

# నా ఇమేజి డ్యామేజ్ చేస్తావా..

- నువ్వేమీ అనుకుంటున్నావు..
- పోలీస్ స్టేషన్‌లో కేసు పెడతావా..
- ఫిర్యాదు ఇస్తే ఫోటోలు పెడతారా..
- ఆంధ్రప్రభ విలేకరికి ఎంపీవో రంజిత్‌కుమార్ బెదిరింపులు

**శాయంపేట, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** ఓ వ్యక్తి ఫిర్యాదు చేస్తే నా కారు దగ్గర ఎవరో వ్యక్తిని పెట్టి ఫోటో తీసి ఆ ఫోటో మీరు ఎలా పేపర్లో వేసి నా ఇమేజ్ ని ఎలా డ్యామేజ్ చేస్తారని నేను ఇప్పుడు వెళ్లి మీ ఆఫీసులో, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని ఎంపీఓ బుర్ర రంజిత్ కుమార్ ఫోన్ చేసి ఆంధ్రప్రభ విలేకరును బెదిరింపులకు గురిచేశాడు. వివరాల్లోకి వెళితే... శాయంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జిపి కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న ప్రశాంత్ పై బిఎస్ఎస్ మండల అధ్యక్షులు మారేపల్లి సుధాకర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదు పై ఆంధ్రప్రభలో జిపి ఆపరేటరా.. ఎంపీఓకు డ్రైవరా.. అనే కథనం ప్రచురితమైంది. అయితే గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు ఎంపీఓకి కోపం వచ్చి ఆంధ్రప్రభ విలేకరిపై చిందులేశాడు. నా కారును ఫోటోను పేపర్ల వేస్తావా, నీకు పద్ధతులు తెలుసా, ఎవరో ఫోటో ఇచ్చారని పేపర్లో నా కారు ఫోటో వేస్తావా నా ఇమేజ్ ని డ్యామేజీ చేస్తావా అంటూ అంతటితో ఆగక విలేకరిపై పోలీస్ స్టేషన్, ఆంధ్రప్రభ ఆఫీస్ లో ఫిర్యాదు చేస్తానంటూ బెదిరింపులకు గురి చేశాడు. అసలు ఆపరేటర్ ప్రశాంత్ ఎంపీఓ కారు తీయాల్సిన అవసరం ఏమొచ్చింది, ఒకవేళ ఆయన కారు తీయకపోతే ఎంపీఓ కు ఎందుకు అంత ఉబ్బలాట అసలు నిజంగానే ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు జిపి కంప్యూటర్ వీధులతోపాటు డ్రైవర్ గా వాడుకుంటున్నాడా అనే అనుమానం ఎంపిఓ నే కలిగిస్తున్నట్లు ఉంది. ఇప్పటికైనా ఎంపీఓ తన ఆఫీసులో తప్పు జరిగితే సంజాయిషీ ఇచ్చుకోవాల్సింది పోయి ఇలా విలేకరిని బెదిరింపులకు గురి చేయడం ఏంటని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎంపీఓ కార్యాలయంలో ఏం జరుగుతుందో దృష్టి సారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జోరుగా కొనసాగుతున్న అక్రమ కర్ర వ్యాపారం



కర్ర లోడుతో వెళ్తున్న ట్రాక్టర్

**వర్ధన్నపేట, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** జోరుగా కొనసాగుతున్న అక్రమ కర్ర వ్యాపారం. విచ్చలవిడిగా చెట్లు నరికివేత పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు. ఒక బండికి పర్మిషన్ కట్టి, పది బండ్లు అక్రమ రవాణా. ఫారెస్ట్ అధికారుల మామూళ్లతో జోరుగా కొనసాగు తున్న అక్రమ రవాణా పై ఆరోపణ. వర్ధన్నపేట మండ లంలో ఫారెస్ట్ అధికారులు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో నెల, నెల మామూళ్లకు పాల్పడు తున్నట్లు ఆరోపణలు ఉండడంతో, మండలంలోని పలు గ్రామాల్లో కర్ర వ్యాపారులు జోరుగా చెట్లను నరికి వేసి ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా జరుగుతుందనీ ఆరోపణలు ఉన్నాయి. వర్ధన్నపేటలో ఫారెస్ట్ కార్యాలయం ఉందా లేదా అని అనుమానాలు కలిగే విధంగా ఎవరూ పట్టించుకోవడంలేదని పలు గ్రామాలలో ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రతి గ్రామంలో చెట్లు నరికివేత అక్రమ రవాణా వరంగల్ నగరానికి జోరుగా వెళుతుందని ఫారెస్ట్ సిబ్బంది వర్ధన్నపేటలో ఉన్నప్పటికీ చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు సక్రమంగా వీదులు నిర్వహించక పోవడం వల్లే, అక్రమ కర్ర రవాణా జరుగుతుందని ఆరోపిస్తున్నారు. మామూళ్ల మత్తు వదిలిపెట్టాలి అక్రమ కర్ర వ్యాపారాన్ని అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పేకాట అడ్డాపై టాస్క్ ఫోర్స్ రైడ్



నగదు, సెల్‌ఫోన్లను స్వాదీనం చేసుకున్న పోలీసులు

**వరంగల్ క్రైమ్, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** పోలీసుల కళ్లుగప్పి పేకాటను నిరంటకంగా ఆడేందుకు గాను పేకాట రాయుళ్ళు సరికొత్త ఎత్తులు వేస్తున్నారు. పేకాటపై కొనసాగుతున్న నిషేధంలో పట్టుబడకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తూ అమలు పరుస్తున్నారు. షాపులనే పేకాట అడ్డాగా మార్చి గుట్టుగా జూదం అడుతున్నట్టు వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పక్కా సమాచారం అందుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎలిగేటి మధుసూదన్ ఆధ్వర్యంలో ఇన్స్ పెక్టర్ బాబులాల్ సారథ్యంలో ఆకస్మిక దాడి చేసి గుట్టుగా సాగుతున్న పేకాట బాగోతాన్ని బయట పెట్టారు. కాజీపేటలోని సాన బార్ సమీపంలోని కటకం సుధాకర్ షాపుపై దాడి చేశారు. ఈ దాడిలో 7 గురు పేకాట రాయుళ్ళు పట్టుబడ్డారు.27 వేల 220 రూపాయల నగదు,7 మొబైల్స్ ఫోన్స్, పేక ముక్కలను సీజ్ చేశారు. వ్యాపారరంగంలో ఉన్న వ్యాపారులు పేకాట ఆడుతూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. కాజీపేట సిద్ధార్థనగర్ కు చెందిన అన్నపురెడ్డి తేజస్ రెడ్డి (54), హంటర్ రోడ్డులోని శాంతినగర్ కు చెందిన సూదిరెడ్డి సురేష్ బాబు(48), కాజీపేట ప్రశాంత్ నగర్ కు చెందిన తిరుమల్ రెడ్డి ఫాతివూరెడ్డి(54),అల్లం మదన్ మోహన్ రెడ్డి (58),కన్నోజు విజయ్ కుమార్ (54),తుమ్మ రంజిత్ (49),ఆర్ ఈ సి పెట్రోల్ బంక్ ప్రాంతానికి చెందిన కొత్తపెల్లి కుమారస్వామి (62)లు పట్టుబడ్డ వారిలో ఉన్నారు. తదుపరి చర్యల కోసమై కాజీపేట పోలీసులకు అప్పగించారు.

# క్రైం న్యూస్

## నిషేధిత పొగాకు ఉత్పత్తుల పట్టివేత

**కాజీపేట, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** కాజీపేట పట్టణంలోని ఓ దుకాణంలో అక్రమంగా భారీగా నిలువ ఉంచిన ప్రభుత్వ నిషేధిత పోగాకు ఉత్పత్తులను స్థానిక పోలీసులు పట్టుకుని సీజ్ చేసిన సంఘటన మంగళవారం వెలుగు చూచింది. కాజీపేట ఎస్సై శివ తెలిపిన వివరాల ప్రకారం... పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో సోమవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పట్టణంలోని విష్ణుపురిలోని ఉప్పలయ్య హోటల్ సమీపంలోని చిట్టిమల్ల సతీష్ (42)కు చెందిన దుకాణంలో ప్రభుత్వ నిషేధిత పోగాకు ఉత్పత్తుల నిలువ ఉన్నట్లు సమాచారం వచ్చిందన్నారు. సిబ్బందితో అక్కడికి వెళ్లి తనిఖీ చేయడంతో భారీగా పోగాలకు ఉత్పత్తులు బయట పడినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో అంబర్ 43 ప్యాకెట్లు, ఆర్ఆర్ టొబాకో 42 ప్యాకెట్లు, విమల్ టొబాకో 832 ప్యాకెట్లు, బాబా జర్ధా టొబాకో 7 ప్యాకెట్లు, అరాకం టొబా 11 ప్యాకెట్లు, మిరాజ్ టొబాకో 4 ప్యాకెట్లు, స్వాగత్ టొబాకో 4 ప్యాకెట్లు, మిత్తం 72,140 రూ.ల విలువ గల ప్రభుత్వ నిషేధిత పోగాకు ఉత్పత్తులను సీజ్ చేసినట్లు తెలిపారు. భారీగా దుకాణంలో నిలువ ఉంచిన చిట్టిమల్ల సతీష్ ను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

## రైతు ఆత్మహత్య

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** తనకు ఉన్న వ్యవసాయ భూమి పట్టా కావడం లేదని రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామంలో చోటుచేసుకుంది. ముసిపట్ల వెంకటయ్య (54) ఈనెల 15వతేదీ సోమవారం రోజున పురుగులమందు త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా కుటుంబ సభ్యులు జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మేరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుమారుడు ముసిపట్ల రాజు వివరాల ప్రకారం తమకు ఉన్న వ్యవసాయ భూమి కోసం7 సంవత్సరాల నుండి కోర్టులు, కలెక్టర్ ఆఫీస్, తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ తన పేరు మీద పట్టా కావడం లేదని బాధపడుతూ ఈనెల 15వతేదీన ఇంటిలో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహ త్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. ఇట్టి సంఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## గాయపడిన వ్యక్తికి పరామర్శ

**పరకాల, సెప్టెంబరు 16 (ఆంధ్రప్రభ):** ప్రమాదవశాత్తు గాయ పడిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ పరామర్శించారు. పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ ఇటీవల ప్రమాదవశాత్తు కాలుకు గాయం కాగా వారిని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి లు పరమర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ (బుజ్జ) మార్కెట్ డైరెక్టర్స్ వైద్యుల వెంకటరాజీ రెడ్డి,శానం కుమార స్వామి, పెండ్యాల కుమార స్వామి, బుడిమే రాజయ్య, ఎండి రంజాన్, నల్లెల్ల కుమార్ స్వామి,గాదే విజయ్, భోగం కమల పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, **SHRUTHI VEMULA** w/o Vemula.Dinesh Reddy (old name) .Hno:6-102/1, Narsimhulpeta (mdl). Mahabubabad.Dist. 506324.TG.I have changed my name from **SHRUTHI VEMULA** (old name) to **SHRUTHI MANDA** (New name) for all purpose

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-09-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942517309 | కొర్లపాటి ఏ కుమార్ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942517559 | పెండ్లి సురేష్ |
| 3 | జూబ్లీహిల్స్ | 103942517538 | పెండ్లి సురేష్ |
| 4 | జూబ్లీహిల్స్ | 103942517399 | రావుల శ్వేత |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్